# Joint Press Release- 7th Round of India-Bangladesh Joint Consultative Commission

June 19, 2022

## సంయుక్త పత్రికా ప్రకటన – 7వ విడత భారత్-బంగ్లాదేశ్ ఉమ్మడి సంప్రదింపుల కమిషన్

జూన్ 19, 2022

1. భారత్-బంగ్లాదేశ్ మధ్య 7వ విడత ఉమ్మడి సంప్రదింపుల కమిషన్ (జేసీసీ) సమావేశం 2022 జూన్ 19న న్యూఢిల్లీలో జరిగింది. ఈ జేసీసీకి భారత విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ అలాగే బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల మంత్రి, ఎంపీ, డా. ఎ.కె. అబ్దుల్ మోమెన్ సహాధ్యక్షత వహించారు.

2. బంగ్లాదేశ్ విమోచన యుద్ధం యొక్క ఉమ్మడి త్యాగాల నుండి ఉద్భవించిన ఇరువైపులా పంచుకున్న సుహృద్భావాన్ని మంత్రులు గుర్తు చేసుకున్నారు, ఇది వ్యూహాత్మక భాగస్వామ్యం యొక్క సాంప్రదాయ భావనను అధిగమించి సన్నిహితమైన చారిత్రక ఇంకా స్నేహపూర్వక సంబంధాలను ఏర్పరిచింది.

3. భారత రాష్ట్రపతి మరియు ప్రధాన మంత్రి ఇరువురూ 2021లో జరిపిన అపూర్వ పర్యటనల ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కావడాన్ని మంత్రులు స్వాగతించారు. బంగబంధు షేక్ ముజీబుర్ రహ్మాన్ శత జయంత్యుత్సవం; బంగ్లాదేశ్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం అలాగే భారత్-బంగ్లాదేశ్ దౌత్య సంబంధాల యొక్క స్వర్ణ జయంత్యుత్సవం - ఈ మూడు చారిత్రక సంఘటనలను ఉమ్మడిగా స్మరించుకోవడానికి ఈ పర్యటనలను చేపట్టారు.

4. ద్వైపాక్షిక మరియు ప్రాంతీయ సహకారానికి రోల్ మోడల్‌గా నిలిచిన, ఇరు దేశాల మధ్య పరస్పర విశ్వాసం మరియు గౌరవం అనేది గత దశాబ్దంలో మాత్రమే మరింతగా బలోపేతం అయిందని మంత్రులు కొనియాడారు. 2022 మే నెలలో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బంగబంధు షేక్ ముజీబుర్ రహ్మాన్‌పై సంయుక్తంగా నిర్మించిన బయోపిక్, 'ముజీబ్ – మేకింగ్ ఆఫ్ ఎ నేషన్' యొక్క ట్రైలర్‌ను విడుదల చేయడం అనేది దీనికి తాజా నిదర్శనంగా నిలిచింది.

5. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి తర్వాత ఇది మొట్టమొదటి వ్యక్తిగత జేసీసీ సమావేశం అని గుర్తుచేస్తూ, కోవిడ్-19పై ఉమ్మడి పోరుకు ఇరు దేశాలు చేసిన కృషిని ఇరువురు మంత్రులు కొనియాడారు. 2020లో గత విడత జేసీసీ సమావేశం వర్చువల్‌గా జరిగింది. 2021 డిసెంబర్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అలాగే 2021 మార్చిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జరిపిన పర్యటన, 2020 డిసెంబర్‌లో ఇరు దేశాల

ప్రధాన మంత్రుల మధ్య జరిగిన వర్చువల్ సదస్సుతో పాటు 2020 సెప్టెంబర్‌లో జరిగిన జేసీసీ వర్చువల్ సమావేశం సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంతో సహా, ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ కొనసాగుతున్న సహకారాన్ని మంత్రులు సమగ్రంగా సమీక్షించారు.

6. కోవిడ్-19 మహమ్మారి కారణంగా సవాళ్లు నెలకొన్నప్పటికీ, భద్రత మరియు సరిహద్దు నిర్వహణ నుండి పరస్పర ప్రయోజనకర వాణిజ్యం మరియు పెట్టుబడుల ప్రవాహం, అదేవిధంగా వృద్ధి చెందిన ద్వైపాక్షిక మరియు ఉప-ప్రాంతీయ మల్టీమోడల్ కనెక్టివిటీ, మరింత మెరుగైన విద్యుత్ మరియు ఇంధన సహకారం, అభివృద్ధి సహాయం మరియు సామర్థ్య నిర్మాణ సమావేశాలు, సాంస్కృతిక మరియు సన్నిహిత ప్రజా సంబంధాల వరకు ఇలా ప్రతి రంగంలోనూ ఇరు దేశాలూ ఇదివరకెన్నడూ లేనంత సన్నిహితంగా కలిసి పనిచేస్తుండటం పట్ల మంత్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి నదులు, నీటి వనరుల నిర్వహణ, ఐటీ మరియు సైబర్ భద్రత, పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం మరియు ఆహార భద్రత, సుస్థిర వాణిజ్యం, వాతావరణ మార్పులు (క్లైమేట్ ఛేంజ్) ఇంకా విపత్తుల నిర్వహణ రంగాల్లో సహకారాన్ని మరింత విస్తృతం ఇంకా బలోపేతం చేసుకోవడానికి సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు ఇరువురు మంత్రులు ఈ సందర్భంగా అంగీకరించారు.

7. అత్యున్నన్నత స్థాయి పర్యటనలతో పాటు, వివిధ ద్వైపాక్షిక యంత్రాంగాల ద్వారా విస్తృతమైన సమావేశాలు జరపడాన్ని ఇరువురు మంత్రులు ప్రశంసించారు అలాగే పునరుత్తేజిత శక్తి ఇంకా క్రమబద్ధతతో భాగస్వామ్య నిర్మాణ యత్నాలను మరింత పెంపొందించుకోవడానికి అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల ప్రజల పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం అలాగే తగిన పరిష్కారాలను కొనుగొనడంపై మరింతగా దృష్టి సారించే విధంగా సహకారాన్ని వేగవంగం చేయాల్సిందిగా ఇరువురు మంత్రులు తమ అధికారులకు సూచించారు.

8. మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుండి బలవంతంగా పంపివేయబడి, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఆశ్రయం పొందుతున్న వ్యక్తులను సురక్షితంగా, వేగవంతంగా ఇంకా సిద్ధంగా తిరిగి వారి ప్రాంతానికి తరలించడం యొక్క ప్రాధాన్యతను ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి.

9. ఇరు దేశాల మధ్య నెలకొన్న అద్భుతమైన ద్వైపాక్షిక సంబంధాలను గుర్తిస్తూ, నాయకులు తీసుకున్న నిర్ణయాలను వేగవంతంగా అమలు చేయడానికి సన్నిహిత సహకారం యొక్క ప్రాధాన్యత అలాగే ద్వైపాక్షిక సహకారం యొక్క అన్ని విభాగాల్లోనూ పరస్పర సమావేశాలను మరింత విస్తృతం ఇంకా బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఇరువురు మంత్రులు పునరుద్ఘాటించారు.

10. న్యూఢిల్లీలో బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి మోమెన్ పర్యటన సందర్భంగా, ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అలాగే భారత ప్రభుత్వానికి చెందిన ఇతర ప్రముఖులను కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

11. భారత్-బంగ్లాదేశ్ 8వ విడత జేసీసీ సమావేశాన్ని 2023లో బంగ్లాదేశ్‌లో నిర్వహించేందుకు అంగీకారం కుదిరింది.

**న్యూఢిల్లీ**
**జూన్ 19, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.